ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పెద్దపల్లి
జిల్లా వార్తలు
5★
సోమవారం 15 జూలై 2024



రామగుండం నగరాభివృద్ధికి సహకరించండి 8లో..

నేడు మంథనిలో మంత్రి శ్రీధర్‌బాబు పర్యటన 8లో..

కార్డియాలజిస్టులు కరువు



రామగుండం ప్రాంతంలో అత్యవసర పరిస్థితుల్లో అందని వైద్యం

మెడికల్ కళాశాల ఏర్పాటై మూడేళ్లయినా జాడలేని కార్డియాలజీ విభాగం

కళ్యాణ్‌నగర్, జూలై 14: మాంచెస్టర్ ఆఫ్ ఇండియాగా పేరుపొందిన రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అత్యవసర పరిస్థితుల్లో వైద్యం అందే పరిస్థితి లేదు. పరిశ్రమల నుంచి వచ్చే బొగ్గు, దుమ్ము, దూళితో పాటు శబ్ద, వాయు కాలుష్యంతో ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారు. జిల్లాలో ఏకైక మున్సిపల్ కార్పొరేషన్ అయిన రామగుండంలో మెడికల్ కళాశాల ఏర్పాటు అయి మూడేళ్లు కావస్తోంది. అయితే ఇప్పటివరకు వైద్య కళాశాలలో గుండెకు సంబంధించిన వైద్యులు లేక పోవడంతో అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలకు ముప్పు వాటిల్లుతోంది. సుమారు 3 లక్షల జనాభా కలిగిన రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కార్డియాలజిస్టులు లేకపోవడం విచారకరం. అత్యవసర పరిస్థితుల్లో హైదరాబాద్, కరీంనగర్ వంటి ప్రాంతాలకు తరలించాల్సి వస్తుండడంతో చాలా మంది మార్గమధ్యలోనే మృత్యువాత పడుతున్న సంఘటనలు రామగుండం ప్రాంత ప్రజలను కలచివేస్తున్నాయి.

ఈ మధ్య కాలంలో ఎక్కువ శాతం సింగరేణి కార్మికులు, 25ఏళ్ల నుంచి 30ఏళ్ల వయసున్న వారు కూడా మృత్యువాత పడుతుండడం సమస్య తీవ్రతకు అద్దం పడుతోంది. సింగరేణి ఆసుపత్రిలో కూడా కార్డియాలజిస్ట్ వైద్యులు లేకపోవడంతో చాలామందిని హైదరాబాద్‌లోని కార్పొరేట్ ఆసుపత్రులకు రెఫర్ చేస్తున్నారు. స్థానికంగా ఉన్న కొన్ని ప్రైవేటు ఆసుపత్రులకు హైదరాబాద్ తదితర పట్టణాల నుంచి వారానికి ఒకసారి కొందరు కన్సల్టెంట్ డాక్టర్లు వచ్చి వెళుతున్నా పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండే వైద్యులెవరూ లేరు. దీంతో ఫిజీషియన్లే వైద్యం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. సింగరేణి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రుల్లో గుండెకు సంబంధించిన పరికరాలు సైతం అందుబాటులో లేవు.

మెడికల్ కళాశాల ఏర్పాటు అయినా..

రామగుండం మెడికల్ కళాశాల ఏర్పాటై మూడేళ్లు కావస్తున్నా ఇక్కడ కార్డియో డిపార్ట్‌మెంట్‌ను ఏర్పాటు చేయలేదు. గుండెకు సంబంధించిన ప్రొఫెసర్లు, అసిస్టెంట్‌ప్రొఫెసర్లు, రెసిడెంట్ డాక్టర్ల పోస్టులు



గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి

మంజూరైనా ఇప్పటివరకు భర్తీ కాలేదు. ఇక్కడ కార్డియో డాక్టర్లు అందుబాటులో ఉంటారని భావించి చాలా మంది దూరప్రాంతాల నుంచి వస్తున్న వారికి వైద్యం అందడం లేదు. మెడికల్ కళాశాల ఏర్పాటైన తరువాత అన్ని విభాగాలను ఏర్పాటు చేయాల్సి ఉండగా కార్డియో విభాగంపై దృష్టి పెట్టకపోవడంతో ఇక్కడికి రావడానికి కూడా ప్రొఫెసర్లు మొగ్గుచూపడం లేదు. గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి వచ్చిన రోగులను అత్యవసర సమయంలో కరీంనగర్‌లోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులకు రెఫర్ చేస్తుండడంతో వారి ప్రాణాలకు ముప్పు వాటిల్లుతోంది. ఇలాంటి సంఘటనలు నెలకు రెండు మూడు జరుగుతున్నా ఇక్కడ మాత్రం పూర్తిస్థాయిలో వైద్యులను నియమించడంపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

త్వరలోనే 50 పడకల కార్డియో విభాగం..

మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, రామగుండం ఎమ్మెల్యే



నిత్యం దినదిన గండంగా బతుకులు వెళ్లదీస్తున్న రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఈ మూడు సంవత్సరాల కాలం నుంచి గుండెపోట్లు అధికమయ్యాయి. రూ.16 కోట్లతో గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో 50 పడకల ఐసీయూ విభాగం, మరో 50 పడకల క్రిటికల్ కేర్, నిరంతరం కార్డియో వైద్యులను అందుబాటులో ఉంచే విధంగా చర్యలు చేపట్టనున్నారు. ఇక్కడ మెరుగైన వైద్యం అందించే విధంగా స్పెషలిస్టు డాక్టర్లను నియమించాలని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కోరాను. త్వరలోనే కార్డియో విభాగాన్ని అందుబాటులోకి తీసుకు రావడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాను.

ఆదివరాహస్వామి క్షేత్రంలో భక్తుల సందడి



స్వామివారి దర్శనం కోసం బారులుతీరిన భక్తులు

కమాన్‌పూర్, జూలై 14 : మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఆదివరాహస్వామి వారిని దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు పోటెత్తారు. దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయ పరిసరాలు కిటకిటలాయి. ఆలయంలో స్వామివారికి భక్తులు ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

డాగ్ స్క్వాడ్‌తో కల్వర్టుల తనిఖీలు



డాగ్ స్క్వాడ్‌తో తనిఖీ చేస్తున్న పోలీస్ సిబ్బంది

ఓదెల, జూలై 14 : మండలంలోని పలు గ్రామాల దారుల వెంట ఉన్న కల్వర్టులను ఆదివారం ఎస్‌ఐ అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు నిర్వహించారు. భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయంలో పెద్దపట్నం, అగ్నిగుండం బ్రహ్మోత్సవాలు ఉన్నందున ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా పొత్కపల్లి, కాల్వశ్రీరాంపూర్ ఎస్‌ఐల ఆధ్వర్యంలో భద్రత చర్యలు చేపట్టారు. మండలంలోని సమస్యాత్మక గ్రామాల ప్రధాన రహదారులు, కల్వర్టులను, అనుమానిత రోడ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

ఎంవీ యాక్టును రద్దు చేయాలి

- మోటార్ వర్కర్స్ యూనియన్ మహాసభలో కె.రాజన్న



మహాసభలో ప్రసంగిస్తున్న కె.రాజన్న

జ్యోతినగర్, జూలై 14 : కేంద్రం తీసుకువచ్చిన మోటార్ వెహికిల్ చట్టాన్ని రద్దు చేయాలని, మోటార్ రంగ కార్మికులకు నష్టదాయకమైన ఎంవీ యాక్టును తక్షణం రద్దు చేయాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె.రాజన్న, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఐ.కృష్ణ స్పష్టం చేశారు. ఆదివారం ఎన్టీపీసీలో జరిగిన మోటార్ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్‌టీయూ) 3వ మహాసభలో వారు ప్రసంగించారు. మోటార్ రంగంలోని కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. కార్మికులకు ఎలాంటి ఉద్యోగ భద్రత లేదన్నారు. కార్మికుల మేలును దృష్టిలో పెట్టుకొని వెంటనే ప్రభుత్వం మోటార్‌రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ మోటార్‌రంగ కార్మికులకు అందేలా ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్న 25 లక్షల మందిని ఆదుకునేందుకు కాంగ్రెస్ సర్కారు కృషిచేయాలని డిమాండ్ చేశారు. కాగా, మోటార్‌వెహికిల్ చట్టంలో ఉన్న హిట్‌అండ్‌రన్ సెక్షన్ డ్రైవర్లకు ఉరితాడుగా మారిందని, యాదృచ్ఛికంగా యాక్సిడెంటైతే డ్రైవర్‌నే బాధ్యుడిని చేసి 10 సంవత్సరాల జైలు శిక్ష, 10లక్షల రూపాయల జరిమానా విధించడం దారుణమన్నారు. రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అవకాశం ఇవ్వడం వల్ల ఆటో రంగంలోని లక్షలాది కార్మికులు తీవ్రంగా నష్టపోయారన్నారు. కార్మికులకు 12 వేల రూపాయల ఆర్థికసహాయం ప్రభుత్వం అందించి ఆదుకోవాలని కోరారు. మోటార్ రంగ కార్మికుల హక్కుల సాధన కోసం తమ సంఘం ఉద్యమాలు చేస్తుందని, భవిష్యత్‌లో యూనియన్ ఆధ్వర్యంలో జరిగే ఐక్యపోరాటాలకు కార్మికులు సిద్ధంగా ఉండాలన్నారు. మహాసభలో నాయకులువెంకన్న, చిలుక శంకర్, కొమరయ్య, రవికుమార్, మల్లేష్, లింగమూర్తి, తిరుపతి, మురళీ, బుచ్చయ్య, మహేశ్, కలీం, బాలకృష్ణ, ఫజల్, రాయమల్లు, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత, పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు



సబ్బితంలో పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

పెద్దపల్లి రూరల్, జూలై 14: గ్రామాల్లో స్వచ్ఛత, పారిశుధ్యంపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు పెద్దపల్లి ఎంపీడీవో శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని సబ్బితం, రాఘవపూర్, దేవునిపల్లి, గౌరెడ్డిపేట గ్రామాల్లో పారిశుధ్య పనులను ఎంపీడీవో, ఎంపీవోలు పరిశీలించారు. సీజనల్‌వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఇళ్ల చుట్టూ వర్షపు నీరు నిల్వకుండా, చెత్తాచెదారం ఉండకుండా ప్రజలు జాగ్రత్త పడాలన్నారు. వెంట పంచాయతీకార్యదర్శులు, సిబ్బంది ఉన్నారు.

కాల్వశ్రీరాంపూర్‌లో..

కాల్వశ్రీరాంపూర్, జూలై 14: మండలంలోని ఆయా గ్రామాల్లో స్పెషల్ డ్రైడే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆదివారం ఆయా శాఖల ఉద్యోగులు గ్రామాల్లోని వాడవాడలా చెత్తాచెదారం తొలగించాలని గ్రామస్తులకు తెలియజేశారు. డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా ఇంట్లో నీటి నిల్వ ఉంచుకోకూడదని సూచించారు. కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ భాగ్యలక్ష్మి, ఏఎన్‌ఎంలు సుధారాణి, వాణి సునంద, సరోజన, సునీత, పద్మ, సరిత విజయ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఎస్సారెస్పీ ఉద్యోగి మృతి

ఓదెల, జూలై 14 : మండలంలోని కనగర్తిలో ఆదివారం పెరిక వీరస్వామి(47) అనే ఎస్సారెస్పీ ఉద్యోగి గుండెపోటుతో మృతిచెందాడు. గత ప్రభుత్వం హయాంలో ఇతర శాఖలకు వీఆర్‌వోలను బదిలీ చేయడంలో భాగంగా వీర స్వామిని ఎస్సారెస్పీకి బదిలీచేశారు. ప్రస్తుతం సుల్తానాబాద్ నుంచి ఓదెల వరకు డి 86 కాలువపై లష్కర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆదివారం ఆకస్మికంగా గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించేందుకు సిద్ధం చేస్తుండగా, అక్కడే మృతిచెందాడు. మృతుడి భార్య జ్యోతి, కూతుళ్లు హన్సిక, హర్షిత ఉన్నారు. సీపీఐ మండల కార్యదర్శి కోడం స్వామి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చే వరకు పోరాటం

- నేటి నుంచి రచ్చబండ కార్యక్రమం - బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్



సమావేశంలో మాట్లాడుతున్న చందర్

గోదావరిఖని, జూలై 14: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రజల పక్షాన పోరాటం చేస్తామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఆదివారం స్థానిక చౌరస్తాలో జరిగిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సోమవారం నుంచి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలైన మహిళలకు రూ.2500, వృద్ధులకు రూ.4వేలు, వికలాంగులకు రూ.6పెన్షన్, రైతులకు రూ.2లక్షల రుణ మాఫీని వెంటనే చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణి బొగ్గు బ్లాకుల నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత ఐదేళ్లలో రామగుండం నియోజకవర్గ ప్రజల దశాబ్దకాలంగా ఎదురుచూస్తున్న మెడికల్ కళాశాలను తీసుకురావడం జరిగిందని, అంతేకాకుండా రామగుండం రోడ్లు, డ్రైనేజీలతో పాటు అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు కన్నూరి సతీష్, కల్లచర్ల కృష్ణవేణి, అడ్డాల గట్టయ్య, బాదె అంజలి, జనగామ కవితసరోజిని, నాయకులు వీటీ స్వామి, మురళీధర్‌రావు, జేవీరాజు, పర్లపల్లి రవి, మాదాసు రామమూర్తి, రాకం వేణు, బొడ్డు రవీందర్, సీహెచ్ మొగిలి, నూతి తిరుపతి, అనుముల కళావతి, సంధ్య, రమ్యయాదవ్, లక్ష్మి, మహేందర్ పాల్గొన్నారు.

నేడు జనగామాలో రచ్చబండ

ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం 9వ డివిజన్ జనగామలో రామగుండం రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు మాజీ ఎమ్మెల్యే చందర్ తెలిపారు.

పెండింగ్ డిమాండ్ల సాధనే లక్ష్యం

- గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలి - సర్వసభ్య సమావేశంలో జేఏసీ నేతల వెల్లడి



సమావేశంలో మాట్లాడుతున్న బాబర్ సలీం పాషా

జ్యోతినగర్, జూలై 14:రామగుండం ఎన్టీపీసీ కాంట్రాక్టు కార్మికులకు సంబంధించిన పెండింగ్ డిమాండ్ల సాధనే లక్ష్యంగా ముందుకు సాగుదామని కాంట్రాక్టు కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ(జేఏసీ) నాయకులు బాబర్ సలీంపాషా, కౌశిక హరి స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక టీవీ గార్డెన్స్‌లో జరిగిన జేఏసీ సర్వసభ్య సమావేశంలో వివిధ అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా జేఏసీ సీనియర్ నాయకులు బాబర్ సలీంపాషా(ఐఎన్‌టీయూసీ), కౌశిక హరి(బీఆర్ఎస్) ప్రసంగిస్తూ కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, పెండింగ్ డిమాండ్లు, సమస్యల పరిష్కారానికికి జేఏసీ కృషి చేస్తుందని, అన్ని అంశాలను ఎన్టీపీసీ కేదార్ రంజన్ పాండుతో సమావేశమై సమస్యలు పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అందరి అభిప్రాయాల ప్రకారం త్వరలోనే ఈడీని కలిసి పెండింగ్ డిమాండ్లు, అంశాలను తెలియజేస్తామన్నారు. కార్మిక సంఘాలకు గుర్తింపు ఎన్నికలు(వెరిఫికేషన్) నిర్వహించాలని సమావేశంలో ముక్త కంఠంతో అందరూ తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారని తెలిపారు. వీలైనంత త్వరగా గుర్తింపు ఎన్నికలు నిర్వహించేలా జేఏసీ కృషి చేస్తుందన్నారు. 2022లో కార్మిక శాఖ సమక్షంలో చట్టబద్ధంగా కుదుర్చుకున్న ఒప్పందాన్ని సైతం ఎన్టీపీసీ యాజమాన్యం అమలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. ఒప్పందం ప్రకారం సీనియర్ కార్మికులు, ఐటీఐ ఉన్న కార్మికులకు పదోన్నతులు కల్పించాల్సి ఉండగా తూతూ మంత్రంగా కొంత మందికి ప్రమోషన్లు ఇచ్చి యజామాన్యం చేతులు దులుపుకుంటున్నదన్నారు. 60 ఏళ్లు దాటిన కార్మికులను విధుల నుంచి తొలగించాలని ఏ నిబంధన లేకున్నప్పటికీ ఆ కార్మికులను బలవంతంగా పనుల నుంచి తీసివేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీస్ వెరిఫికేషన్, మెడికల్ టెస్టులంటూ కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. గతంలో జరిగిన ఒప్పందం ప్రకారం 1020 రూపాయల అలవెన్సులు చెల్లించే విధంగా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే డిపెండెంట్ కార్మికులకు పూర్తిస్థాయి అలవెన్సులు చెల్లించాలని, గతంలో ఉన్న విధంగానే ఏడాదిపాటు పని చేసే విధంగా గేట్ పాస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఎన్టీపీసీ ప్రాజెక్టులో కాంట్రాక్టు కార్మికుల పిల్లలకు ఉపాధి కల్పించాలని బాబర్, కౌశిక హరి డిమాండ్ చేశారు. త్వరలో ఈడీతో సమావేశమైన తరువాత కార్మికులకు న్యాయం జరుగకపోతే మరోసారి భారీ ఉద్యమానికి కార్మికులు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో జేఏసీ నాయకులు చిలుక శంకర్, నాంసాని శంకర్, ఇజ్జగిరి భూమయ్య, ఏ.శ్రీవాస్, గీట్ల లక్ష్మారెడ్డి, భూమల్ల చందర్, రాజమల్లయ్య, నాగభూషణం, బుచ్చయ్య, శ్రీనివాస్, లక్ష్మణ్, కార్మికులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి న్యాయం చేయండి

- జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్‌కు వినతి

కళ్యాణ్‌నగర్, జూలై 14: గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో మృతిచెందిన రావుల విజయ్ కుటుంబానికి నష్టపరిహారం ఇచ్చి ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్సీ కమిషన్ వడ్డేపల్లి రాంచందర్‌ను దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కందుకూరి రాజరత్నం, మద్దెల దినేష్ కోరారు. ఆదివారం ఎన్టీపీసీ జ్యోతి భవన్‌లో ఆయనకు పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు.

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నూతనంగా నిర్మిస్తున్న భవనం కందకంలో పడి విజయ్ పడి మృతిచెందాడని తెలిపారు. ఇప్పటి వరకు కాంట్రాక్టర్ కానీ, స్థానిక లేబర్ అధికారులు కానీ బాధిత కుటుంబానికి ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండా కేవలం దళితుడని అవమానపరుస్తున్నారని తెలిపారు. విజయ్ కుటుంబానికి పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రోతాహం కింద 5లక్షల రూపాయలతో పాటు ఎకరం భూమి, డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు ఇవ్వాలని కోరారు. రామగుండం నగరపాలక సంస్థలో ఐదు డివిజన్లకు కలిపి ఎస్‌సీ కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కోరారు. దళిత వాడల్లో ఎస్‌సీ సబ్‌ప్లాన్ నిధుల ద్వారా మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో గండి ప్రసాద్, వై లెనిన్ తదితరులు ఉన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం : ఆర్టీసీ డీఎం



కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఎం నాగభూషణం

కళ్యాణ్‌నగర్, జూలై 14: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం నాగభూషణం అన్నారు. ఆదివారం గోదావరిఖని ఆర్టీసీ డిపోలో లక్ష్యే లక్ష్యం కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఉద్యోగులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరకంగా దేహదారుఢ్యాన్ని పెంపొందిస్తాయని, ప్రతి ఒక్కరూ క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని కోరారు. ఉద్యోగులకు రన్నింగ్, స్పూన్‌అండ్ బాల్, మహిళ ఉద్యోగులకు ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ గీత కృష్ణ, ఎంప్లాయిస్ వెల్ఫేర్ బోర్డు సభ్యులు టీకే స్వామి, ఇందిరాదేవితో పాటు ఉద్యోగులు పాల్గొన్నారు.

నర్సింగాపూర్‌లో పోచమ్మ బోనాలు

ధర్మారం, జూలై 14: ధర్మారం మండలం నర్సింగాపూర్‌లో ఆదివారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం ప్రతి ఇంటిలో నుంచి బోనం ఎత్తుకుని పోచమ్మ ఆలయానికి ఊరేగింపుగా వెళ్లారు. ఆలయంలో పోచమ్మ కు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

దారి మైసమ్మకు పూజలు

సుల్తానాబాద్, జూలై 14: ఆషాఢ మాసాన్ని పురస్కరిం చుకుని సుల్తానాబాద్ పట్టణంలోని వాహన డ్రైవర్లు, యజ మానులు దారి మైసమ్మలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు, యజమానులు పాల్గొన్నారు.

ఎస్సారెస్పీలోకి పెరుగుతున్న వరద

- ప్రాజెక్టులోకి 3,183 క్యూసెక్కుల నీరు

జగిత్యాల, జూలై 14 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతాల నుంచి ఇన్‌ఫ్లో పెరుగు తోంది. ఆదివారం వరద నీరు చేరుతుండడంతో ప్రాజెక్టు నీటి మట్టం క్రమంగా పెరగుతోంది. ఎగువ ప్రాంతా ల్లో కురిసిన వర్షాలతో పాటు, బాబ్లీ గేట్లు ఎత్తివేయడంతో ఎస్సారెస్పీలోకి 3,183 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు నీటి నిల్వ 90.323 సామర్థ్యానికి ప్రస్తుతం 12.788 టీఎంసీల నీరు నిల్వ ఉంది. గత యేడాది ఇదే సమయానికి ప్రాజెక్టులో 18.716 టీఎంసీల నీరు నిల్వ ఉంది. మిషన్ భగీరథ, ఇతరములకు కలిపి ప్రాజెక్టు నుంచి 494 క్యూసెక్కుల నీటిని వదిలారు. జూన్ 1వ తేదీ నుంచి ఇప్పటివరకు ప్రాజెక్టులోకి 7.050 టీఎంసీల వరద నీరు వచ్చి చేరిందని అధికారులు దెలిపారు.

వృద్ధుల సంరక్షణ బాధ్యత పోలీసులదే


మాట్లాడుతున్న హరి అశోక్‌కుమార్

జగిత్యాల అర్బన్, జూలై 14: వృద్ధుల సంరక్షణ బాధ్యత పోలీసులదేనని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్‌కుమార్ అన్నారు. సీనియర్ సిటిజన్ రక్షణ దినోత్సవం ఆదివారం జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ సిటిజన్‌ల నుంచి ఫిర్యాదులు అందిన వెంటనే పోలీసులు తక్షణమేచర్యలు తీసుకుంటారన్నారు. వయోవృద్ధులైన పోషకుల పోషణ చూడకుంటే ట్రిబ్యునల్ అధికారి అయిన ఆర్డీవోకు ఫిర్యాదు చేయాలని సూచించారు. సెక్షన్ 24 ప్రకారం ఆర్డీవోలకు పోషకులను నిర్లక్ష్యం చేసిన వారిని 6నెలల జైలు శిక్షతో పాటు జరిమానా విధించే అధికారం ఉందన్నారు. కార్యక్రమంలో సంఘ జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్మల ప్రకాష్ రావు, ప్రతినిధులు నారాయణ, సత్యనారాయణ, సీనియర్ న్యాయవాది సతీష్‌రాజ్, సింగం గంగాధర్, పబ్బా శివానందం పాల్గొన్నారు.

పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించే దమ్ముందా?

- కాంగ్రెస్‌కు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సవాల్ - హరీష్‌రావు బీజేపీలో చేరినా రాజీనామా చేయాల్సిందే..

కరీంనగర్, జూలై 14 (ఆంధ్రజ్యోతి, ప్రతినిధి): కాంగ్రెస్‌లో చేరుతున్న ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ప్రజా తీర్పు కోరే దమ్ముందా అని కాంగ్రెస్ నాయకులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సవాల్ విసిరారు. కరీంనగర్‌లో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కొందరు ఎమ్మెల్యేలు అక్రమాస్తులు కాపాడుకోవడానికే అధికార పార్టీలో చేరుతున్నారని ఆయన విమర్శించారు. నియోజకవర్గాల అభివృద్ధికోసం కాంగ్రెస్‌లో చేరుతున్నామని ప్రకటించడం సిగ్గుచేటన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఎనిమిది స్థానాల్లో గెలిపించారన్నారు. అభివృద్ధిని చూసి కాంగ్రెస్‌లో చేరుతున్నారని మాట్లాడుతున్న అధికార పార్టీ నేతలు మీ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలందరితో రాజీనామా చేయించి ఉప ఎన్నికల్లో ప్రజా తీర్పు కోరాలన్నారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అనేది ఒక రాజకీయ డ్రామా అన్నారు. బీజేపీలో బీఆర్ఎస్‌ను విలీనం చేయబోతున్నారంటూ జరుగుతున్న ప్రచారమంతా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఆడుతున్న కుట్రలో భాగమేనన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసాలను, దొంగ హామీలను ప్రజలు గుర్తించారన్నారు. నిరుద్యోగులు చేస్తున్న ఆందోళనే ఇందుకు నిదర్శనమన్నారు. బీఆర్ఎస్‌ను కాపాడుకోవడానికి కేసీఆర్, దొంగ హామీల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి కాంగ్రెస్ నేతలు డ్రామాలు ఆడుతున్నారన్నారు. హరీష్‌రావు మంచి పొలిటీషియన్ అయినా ఆయన బీజేపీలో చేరితే రాజీనామా చేయాల్సిందేనని బండి సంజయ్ అన్నారు. ఎవరు రాజీనామాలు చేసి బీజేపీలో చేరినా గెలిపించుకునే సత్తా మా కార్యకర్తలకు ఉందన్నారు. కేసీఆర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాపాడుకోలేక ఆపార్టీ లీడర్లను ఢిల్లీకి పంపి లీకులిస్తున్నారని విమర్శించారు.


సమావేశంలో మాట్లాడుతున్న బండి సంజయ్‌కుమార్

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీనే చిన్న పార్టీ అని గతంలో హేళన చేశారని, ఇప్పుడు బీఆర్ఎస్‌ను కాపాడుకునేందుకు నానా తంటాలు పడుతున్నారన్నారు. మాకున్న ఏకైక లక్ష్యం తెలంగాణను అభివృద్ధి చేయడమేనని బండి సంజయ్ స్పష్టం చేశారు. కేసీఆర్ పాలనలో నాతో పాటు మా పార్టీ కార్యకర్తలను ఏ విధంగా హింసించారో, అక్రమ కేసులు పెట్టి జైలులో వేశారో ఎవరూ మర్చిపోలేరన్నారు. అధికార పార్టీ ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా జనం నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ వన్‌టైం సెటిల్‌మెంట్ ఏమైందని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. కళాశాల యాజమాన్యాలు అనేక ఇబ్బందుల్లో ఉన్నాయని, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వక పోతే విద్యార్థులు అనేక కష్టాలు పడతారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

వాహనాల తనిఖీలో గంజాయి పట్టివేత


గంజాయితో యువకుడు

సుల్తానాబాద్, జూలై 14: సుల్తానాబాద్ పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా ఓ యువకుడు గంజాయితో పట్టుబడ్డ సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ఆదివారం స్థానిక పూసాల రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్నారు. పూసాల నుంచి సుల్తానాబాద్ వైపు స్కూటీ వస్తున్న ఓ యువకుడిని పోలీసులు ఆపి తనిఖీ చేయగా అతని స్కూటీలో గంజాయి లభించింది. అతన్ని విచారించగా చంద్రాపూర్ నుంచి గంజాయి తీసుకొచ్చి సుల్తానాబాద్ లో విక్రయిస్తున్నట్లు తెలిపాడని ఎస్ఐ చెప్పారు. అతని వద్ద రైల్వే, బస్సు టిక్కెట్లు, సెల్ ఫోన్ తో సహా 271 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

పేకాటస్థావరంపై పోలీసుల దాడి

రాయికల్, జూలై 14: మండలంలోని సింగర్రావుపేట గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు రాయికల్ పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించారు. పేకాటస్థావరంపై దాడి చేయగా ముగ్గురు వ్యక్తులు పారిపోగా నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.3810 నగదు సీజ్ చేశారు. ఏడుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై అశోక్ తెలిపారు.

ఉద్రిక్తతకు దారి తీసిన యువకుడి ఆత్మహత్య ఘటన

- ప్రేమ వ్యవహారంలో కొట్టడం వల్లే ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి బంధువుల ఆందోళన



లింగన్నపేటలో బైఠాయించిన మృతుడి బంధువులు, పోలీసులు, మృతుడి బంధువుల మధ్య వాగ్వాదం, ఇన్‌సెట్‌లో మృతుడు శ్రీనాథ్(ఫైల్)

గంభీరావుపేట, జూలై 14: రాజన్నసిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో ప్రేమ వ్యవహారంలో తుడుము శ్రీనాథ్ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఆదివారం ఉద్రిక్త పరిస్థితులకు దారి తీసింది. శ్రీనాథ్‌ను కొట్టడం వల్లే మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపిస్తూ మృతుడి బంధువులు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. కొట్టిన వ్యక్తి ఇంటి ఎదుట శ్రీనాథ్ మృతదేహంతో బంధువులు, గ్రామస్థులు బైఠాయించారు. ఆత్మహత్యకు కారణమైన వారు ఇక్కడికి రావాలంటూ డిమాండ్ చేశారు. అంతకుముందు శ్రీనాథ్‌ను కొట్టిన వారి ఇంటి వద్దకు మృతదేహాన్ని తీసుకువచ్చే క్రమంలో పోలీసులకు, మృతుడి బంధువులకు వాగ్వాదం జరిగింది. గంటకు పైగా పోలీస్‌లతో వారి బంధువులకు వాగ్వాదం జరగడంతో గ్రామంలో ఒక్కసారి వాతావరణం వేడెక్కి ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. శ్రీనాథ్ మృతదేహాన్ని కొట్టిన వ్యక్తి ఇంటి వద్దకు తీసుకువచ్చి ధర్నా నిర్వహించారు. ఈ నెల 10న తుడుం శ్రీనాథ్ (24) అనే యువకుడు ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామ సమీపంలో గడ్డి మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. శ్రీనాథ్‌ను మెరుగైన వైద్యం కోసం సిద్దిపేటకు తరలించగా శనివారం సాయంత్రం చికిత్సపొందుతూ మృతి చెందాడు. ప్రేమ వ్యవహారమే శ్రీనాథ్ ఆత్మహత్యకు కారణమని మృతుడి బంధువులు ఆరోపిస్తూ ముందుగా శనివారం అర్ధరాత్రి నడిరోడ్డుపై ఆందోళన చేపట్టారు. పోలీసులు అక్కడికి చేరుకుని వారిని సముదాయించినప్పటికీ ఆదివారం కూడా ఆందోళన కొనసాగించారు. ప్రేమించిన అమ్మాయి అన్నతో పాటు అతడి స్నేహితులు తమ కొడుకును కొట్టడం వల్లే ఆత్మహత్య చేసుకున్నాడని శ్రీనాథ్ తల్లిదండ్రులు ఆరోపించారు. తమ కొడుకు ప్రేమించిన అమ్మాయితో పాటు కొట్టిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. శ్రీనాథ్‌ను కొట్టడం వల్లే ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపిస్తూ కొట్టిన వారి ఇంటి ఎదుట రోడ్డుపై మృతుడి బంధువులు మృతదేహంతో బైఠాయించారు. శ్రీనాథ్ ఆత్మహత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని, లేకపోతే ఇక్కడి నుంచి కదిలేది లేదంటూ పట్టుబట్టారు. ఎస్ఐ రాంమోహన్ సముదాయించినా వినకపోవడంతో సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, సిరిసిల్ల సీఐ మొగిలి, ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్, తంగళ్లపల్లి, ఎల్లారెడ్డిపేట ఎస్ఐలు పోలీస్ బలగాలతో అక్కడికి చేరుకున్నారు. శ్రీనాథ్ ఆత్మహత్యకు బాధ్యులైన వారిపై కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ, సీఐ చెప్పడంతో వారి శాంతించారు.

నరసింహుడి సన్నిధిలో హైకోర్టు జడ్జి పూజలు

ధర్మపురి, జూలై 14: ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని రాష్ట్ర హైకో ర్టు జడ్జి జస్టిస్ కె. లక్ష్మణ్ కుటుంబ సభ్యులు ఆదివారం ఉదయం సందర్శించారు. ఆల యానికి విచ్చేసిన ఆయనకు ఆలయ సాంప్రదాయం ప్రకారం మంగళ వాయిద్యాలు వెంట రాగా వేదపండితులు, అర్చకులు, సిబ్బంది పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేదపం డితులు బొజ్జ రమేష్‌శర్మ, పాలెపు ప్రవీణ్‌కుమార్‌శర్మ మంత్రోచ్చారణల మధ్య ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచారి, రమణాచారి వారిని ఘనంగా ఆశీర్వదించారు. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ ఆయనకు స్వామి శేష వస్త్రం, ప్రసాదాలు, చిత్రపటం బహ కరించి ఘనంగా సత్కరించారు. అనుబంధ ఆలయాలను, అద్దాల మండపాన్ని కూడ సందర్శించారు. ఆయన వెంట ధర్మపురి కోర్టు జూనియర్ సివిల్ జడ్జి శ్యాంప్రసాద్, ఆలయ సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, సీఐ రాంనర్సింహారెడ్డి, ఎస్ఐ ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

బీర్‌పూర్: మండలంలోని లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో ఆదివారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి కే.లక్ష్మన్ కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి. స్వామి వారి శేషవస్త్రాలతో సన్మానించి ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వచనాలను అందించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు సంతోష్, మధు, సంతోష్, సిబ్బంది రాజయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.


బీర్‌పూర్ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో పూజలు నిర్వహిస్తున్న న్యాయమూర్తి

ఎల్ఎండీలో తల్లీకొడుకుల ఆత్మహత్యాయత్నం

- ఇద్దరిని రక్షించి, కౌన్సెలింగ్ ఇచ్చిన లేక్ పోలీసులు

కరీంనగర్ క్రైం, జూలై 14: కుటుంబ కలహాలతో విసిగిపోయి ఆత్మహత్యకు యత్నించిన తల్లీకొడుకులు మానేరు జలాశయంలో దూకి ఆత్మహత్య చేసుకునేందుకు యత్నించగా అక్కడే విధుల్లో ఉన్న లేక్ పోలీసులు రక్షించారు.

లేక్ అవుట్‌పోస్టు ఎస్ఐ అర్షం సురేష్ తెలిపిన వివరాల ప్రకారం... కరీంనగర్‌లోని విద్యానగర్ ప్రాంతానికి చెందిన చౌడారపు భారతమ్మ(58), ఆమె కొడుకు చౌడారపు గిరీష్‌కుమార్(34) ఆదివారం మానేరు జలాశయంలోకి దిగేందుకు ప్రయత్నిస్తుండగా అనుమానం వచ్చిన లేక్ పోలీసులు వారిని వెంటనే అదుపులోకి తీసుకుని అవుట్‌పోస్టుకు తరలించారు. అనంతరం కారణాలను అడగగా కుటుంబ కలహాల కారణంగా తాము చనిపోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. తల్లీకొడుకులకు లేక్ అవుట్‌పోస్టు ఎస్ఐ సురేష్ కౌన్సెలింగ్ నిర్వహించి అనంతరం కుటుంబసభ్యులకు అప్పగించారు. ఇద్దరిని రక్షించిన లేక్ ఎస్ఐ, సిబ్బందిని అధికారులు అభినందించారు.

డెంటల్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా కార్యవర్గం ఎన్నిక


ఎస్ సతీష్


పి రాజు

సిరిసిల్ల, జూలై 14 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కరీంనగర్ జిల్లా డెంటల్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించిన అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఎన్నికలకు ఉమ్మడి జిల్లా నుంచి 70 మంది దంత వైద్యులు పాల్గొన్నారు. ఉమ్మడి కరీంనగర్ డెంటల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా డాక్టర్ ఎస్ సతీష్, కార్యదర్శిగా డాక్టర్ పి రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దంత వైద్యుల సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి కృషి చేస్తామని సతీష్, రాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భాస్కర్‌రెడ్డి, డాక్టర్ శివరామకృష్ణ, డాక్టర్ శివసంతోష్, డాక్టర్ గోపీకృష్ణ, డాక్టర్ శ్యాంసుందర్‌రెడ్డి, డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ రాజేందర్, డాక్టర్ స్నేహ, డాక్టర్ జవాలి రెడ్డి, డాక్టర్ అకాంక్ష డాక్టర్ సుస్మిత, డాక్టర్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

పిచ్చి కుక్కల దాడి: ముగ్గురికి గాయాలు

సారంగాపూర్, జూలై 14: మండలంలోని రేచపల్లి లచ్చునాయక్ తండాలో పిచ్చి కుక్కలు దాడి చేయడంతో ముగ్గురికి గాయాలు అయ్యాయి. ఆదివారం లచ్చునాయక్ తండా శివారు గ్రామం కొత్తపల్లెకు చెందిన సిరిపెల్లి చంద్రయ్య, బేతాల సంజీవ్, రేచపల్లికి చెందిన సిరికొండ మల్లయ్యలపై దాడి చేసి గాయపరిచాయి. స్థానికులు అప్రమత్తమై బాధితులను వెంటనే సారంగాపూర్ పీహెచ్‌సీకి తరలించి యాంటిర్యాబిస్ ఇంజక్షన్‌లు వేయించారు. పిచ్చి కుక్కలతో పాటు సాధారణ కుక్కలు వందల సంఖ్యలో ఉన్నాయని వీటిని అదుపు చేసేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా పోచమ్మ బోనాల పండుగ


రాయికల్‌లో బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న భక్తులు


కొడిమ్యాలలో..

రాయికల్, జూలై 14: రాయికల్ పట్టణంలో ఆషాఢ మాసంలో భాగంగా పద్మశాలి సేవా సంఘం, యువజన సంఘం, పోపా, మహిళా సంఘాల ఆధ్వర్యంలో బోనాల పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మార్కండేయ దేవాలయం నుంచి గాంధీ విగ్రహం, బస్టాండ్ మీదుగా పోచమ్మ గుడి వరకు సుమారు 200 మంది మహిళలు బోనాలతో వచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, జగిత్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ బోగ శ్రావణి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కొడిమ్యాల: కొడిమ్యాల మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు నెత్తిన బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

● దుర్గమ్మ బోనాలు..

మల్లాపూర్: ఆషాఢ మాసం సందర్భంగా మల్లాపూర్ మండల కేంద్రంలోని దుర్గమ్మ ఆలయంలో బోనాల పండుగను నిర్వహించారు. ఆదివారం ఉదయం నుంచి ఆలయంలో అమ్మ వారికి ప్రత్యేక పూజలు జరిపారు. సల్లంగా చూడమ్మ దుర్గమ్మ అంటూ భక్తులు అమ్మ వారికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు స్థానిక నాయకులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయంలోని అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపి అనంతరం బోనం సమర్పించారు. జరిగిన కార్యక్రమంలో దుర్గమ్మ కమిటీ సభ్యులు, పలువురు నాయకులు పూండ్ర శ్రీనివాస్‌రెడ్డి, అంతడుపుల నర్సయ్య, సుంకట నారాయణరెడ్డి, లక్ష్మారెడ్డి, ఎర్ర భూమయ్య, మరిపెల్లి మల్లయ్య, నూతిపెల్లి రాజం, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మల్లాపూర్‌లోని దుర్గమ్మ ఆలయం చుట్టూ ప్రదిక్షణ చేస్తున్న మహిళలు, దుర్గమ్మకు సమర్పించిన బోనాలు

ఫెడరేషన్ ఆఫ్ ఫిల్మ్ సొసైటీస్ సౌత్ రీజియన్ అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీగా పొన్నం రవిచంద్ర



కరీంనగర్ కల్చరల్, జూలై 14: బెంగళూరు సుచిత్ర ఫిలిం సొసైటీలో ఆదివారం జరిగిన ఫెడరేషన్ ఆఫ్ ఫిల్మ్ సొసైటీస్ ఆఫ్ ఇండియా వార్షిక సమావేశంలో సౌత్ రీజియన్ అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీగా డాక్టర్ పొన్నం రవిచంద్ర ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎఫ్ఎఫ్ఎస్ఎస్ఆర్ కార్యదర్శి డీఎస్ఎస్ ప్రకాశ్ ప్రకటించారు. ఎన్నిక పత్రాన్ని రవిచంద్రకు అందించారు. మూడేళ్ళుగా సౌత్ రీజియన్ అసిస్టెంట్ కార్యదర్శిగా ఉన్న రవిచంద్ర కొన్నేళ్ళుగా ఫిల్మ్ సొసైటీ ఉద్యమంలో చురుకుగా పాల్గొంటూ అనేక సినీ వ్యాసాలు రాస్తున్నారు. రవిచంద్ర ఎంపిక పట్ల కఫిసొ కార్యదర్శి కె లక్ష్మీగౌతమ్‌తో పాటు హెచ్ రమేశ్ బాబు, పీవీ రామ్మోహన్ నాయుడు, పీఎస్ రవీంద్ర, అయినంపూడి శ్రీలక్ష్మి, అన్నవరం దేవేందర్, మాడిశెట్టి గోపాల్, గాజోజు నాగభూషణం, కందుకూరి అంజయ్య, నంది శ్రీనివాస్, గాజుల రవీందర్, కెఎస్ అనంతాచార్య హర్షం వ్యక్తం చేశారు.

చీరలు కొని రూ.10 వేలు టోకరా

- ఫేక్ మెసేజ్‌తో మోసం - జగిత్యాలలో ఘటన

జగిత్యాల, జూలై 14: బట్టల షాపులో చీరలు కొని షాప్ ఓనర్ దగ్గర పదివేల రూపాయలను ఓ దుండగుడు కొట్టేశాడు. జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ నెల 12న జగిత్యాలలోని ఓ బట్టల దుకాణంలో నెంబర్ ప్లేట్ లేని బైక్‌పై ఓ వ్యక్తి వచ్చాడు. షాపులో రూ.2200 విలువ చేసే మూడు చీరలు కొన్నాడు. తన దగ్గర లిక్విడ్ క్యాష్ లేదని ఫోన్‌పే చేస్తానని చెప్పాడు. అంతేగాక తనకు అత్యవసరంగా డబ్బులు అవసరం ఉందని చెప్పగా ఆ షాపు యాజమానురాలు తన భర్త నెంబర్‌కు ఫోన్ పే చేయమని చెప్పింది. వెంటనే అతడు రూ.10 వేలు ఫోన్ పే ద్వారా ఆమె భర్తకు ట్రాన్సాక్షన్ అయినట్టు ఫేక్ మెసేజ్ ఆమెకు చూపించాడు. ఆమె దగ్గర రూ.10 వేలు తీసుకుని వెంటనే అక్కడి నుంచి పారిపోయాడు. తన ఫోన్ పేకు ఎటు వంటి అమౌంట్ జమ కాలేదని ఆమె భర్త చెప్పాడు. దీంతో తాము మోసపో యామని గ్రహించి పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాక్టర్‌తో సహా బావిలో పడి యువకుడి మృతి


కీర్తి శేఖర్ (ఫైల్)

వేములవాడ రూరల్, జూలై 14: మండలం లోని నూకలమర్రి గ్రామంలో ట్రాక్టర్‌తో సహా బావిలో పడి యువకుడు మృతి చెందాడు. స్థానికులు పోలీసులు కథనం ప్రకారం నూకల మర్రి గ్రామానికి చెందిన కీర్తి శేఖర్ (28) తన బంధువు భూమయ్య పొలం దున్నేందుకు ఆదివారం సాయంత్రం ట్రాక్టర్ తీసుకుని వెళ్లా డు. ట్రాక్టర్‌తో పొలం దున్నే క్రమంలో సమీపం లో ఉన్న బావిలో ప్రమాదవశాత్తూ ట్రాక్టర్‌తో సహా పడిపోయాడు. తీవ్రగాయా లపాలై శేఖర్ మృతిచెందాడు. గుర్తించిన స్థానికులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులకు సమాచారం అందించారు. బావి నుంచి మృతదేహాన్ని, ట్రాక్టర్‌ను స్థానికులు, పోలీసులు వెలికితీశారు. మృతుడికి తండ్రి చంద్రయ్య, భార్య మౌనిక, ఇద్దరు కుమారులు ఉన్నారు.

విద్యుత్ తీగలు పడి రెండు ఆవుల మృతి


విద్యుత్ తీగలు పడి మృతి చెందిన ఆవులు

చందుర్తి, జూలై 14: విద్యుత్ స్తంభాలు విరిగి తీగలు పంట చేనులో మేతమేస్తున్న ఆవులపై పడడంతో రెండు ఆవులు మృతి చెందిన సంఘటన చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన తర్రే లక్ష్మణ్‌కు చెందిన రెండు ఆవులు పంట చేనులో మేత మేస్తుండగా విద్యుత్ స్తంభాలు విరిగి తీగలు ఆవులపై పడడంతో అక్కడికక్కడే మృతి చెందాయి. మృతి చెందిన ఆవుల విలువ దాదాపు లక్ష 60వేల పైగా ఉంటయని తెలిపారు. బాధిత రైతును సెస్ అధికారులు ఆదుకోవాలని రైతులు కోరారు.

రామగుండం రైల్వే స్టేషన్‌లో వెండి ఆభరణాలు స్వాధీనం

- ఆపరేషన్ సటార్క్ విజయవంతం
- రైల్వే సెక్యూరిటీ కమిషనర్ డెబస్మిత బెనర్జీ

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జూలై 14 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ డివిజన్ పరిధిలో ఉన్న అన్ని రైల్వేస్టేషన్‌లలో ఆపరేషన్ సటార్క్ ఆపరేషన్ పకడ్బందీగా నిర్వహిస్తున్నామని ఈ ఆపరేషన్ ద్వారా రామగుండం రైల్వేస్టేషన్‌లో 51.164కిలోల వెండి ఆభరణాలు ముగ్గురు వ్యక్తుల నుంచి స్వాధీనం చేసుకున్నామని దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ డెబస్మతి బెనర్జీ తెలిపారు. ఆదివారం ఈ ఆపరేషన్ ద్వారా ఆర్పీఎఫ్ బృందం రామగుండం రైల్వేస్టేషన్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తుండగా ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా ఉండటంతో వెంటనే విచారించి తనిఖీలు చేశామన్నారు. వీరి వద్ద నుంచి బ్యాగులో ఉన్న 51.164 కిలోల వెండి ఆభరణాలు ఉన్నట్లు తెలుసుకున్నామన్నారు. ఈ ఆభరణాలు ఎక్కడి నుంచి వచ్చాయో ఆ ముగ్గురు వ్యక్తుల నుంచి వివరాలు సేకరించేందుకు ప్రయత్నిస్తే పొంతన లేని సమాధానాలు ఇచ్చారన్నారు. ముగ్గరిపై కేసులు నమోదు చేసి ఆభరణాలను పెద్దపల్లి ఐటీ అధికారులకు అప్పగించామని, ఈ ఆభరణాలు విలువ రూ.47లక్షలు ఉంటుందన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న అద్దంకి దయాకర్

మెట్‌పల్లి, జూలై 14: దేశాన్ని ఒకే తాటిపై నడిపించే రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని కాంగ్రెస్ సీనియర్ నేత అద్దంకి దయాకర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో జై భీమ్ సోల్జర్ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యవాదుల సమ్మేళనం కార్యక్రమానికి అద్దంకి దయాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి రాజ్యాంగం రచించి, దేశ ప్రజలందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వంతో పాటు పేదలకు సంక్షేమ పథకాలను అందించేందుకు అంబేద్కర్ కృషి చేశారన్నారు. ఒక ఎస్సీ వర్గానికి చెందిన వ్యక్తిగా భావించొద్దని, బడుగు బలహీనవర్గాల కోసం పోరాటం చేసిన ఎన్నో త్యాగాలు చేసిన గొప్ప వారన్నారు. దేశంలోని అన్ని పార్టీలకు అతీతంగా, బడుగుబలహీన పేదరికంలో ఉన్న అన్నివర్గాల కోసం పోరాడిన వ్యక్తి అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్‌ను ఎస్సీ వర్గానికి చెందిన వ్యక్తిగా మాత్రమే భావించరాదన్నారు. బీసీ, మైనార్టీలతో పాటు ఎస్సీ వర్గాల ప్రజల కోసం కృషి చేశారన్నారు. అంబేద్కర్ లాగే జ్యోతిరావు పూలే బడుగు బలహీనవర్గాల కోసం ఎన్నో త్యాగాలు చేశారన్నారు. వారి ఆశయ సాధన కోసం అన్ని వర్గాల ప్రజలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బత్తుల నరేష్, రెంజర్ల రాజేష్, అద్దంకి నాగమ ణి, పేట అశోక్, మేకల తుకారాం, బత్తుల భరత్, శేఖర్, నీరటి శేఖర్, మహిళలు, పాల్గొన్నారు.



వీర్లపల్లెలో ఉచిత మెడికల్ క్యాంప్



వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న ఎస్వోటూ జీఎం

యైటింక్లయిన్‌కాలనీ, జూలై 14: సింగరేణి ప్రభావిత గ్రామమైన వీర్లపల్లె గ్రామంలో ఆదివారం సింగరేణి ఆర్జీ-2 యాజమాన్యం మెడికల్ క్యాంప్ నిర్వహించింది. ఎస్వోటూ జీఎం వెంకటేశ్వరరావు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈసందర్భంగా వైద్య బృందం గ్రామస్థులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను అందజేశారు. ప్రభావిత గ్రామాల్లో మౌళిక వసతులు, గ్రామస్థుల ఉపాధి, ఆరోగ్యంపై సింగరేణి అనేక సంక్షేమ కార్యక్రమాల చేపడుతున్నట్టు ఎస్వోటూ జీఎం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వేణుగోపాల్‌రావు, డీజీఎం(పర్సనల్) రాజేంద్రప్రసాద్, మెడికల్ సూపరెండెంట్ డాక్టర్ మహిపాల్, ఎస్ఎస్‌వో షరీఫ్ మహమ్మద్, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ పద్మ పాల్గొన్నారు.

కోల్‌కారిడార్ రోడ్డుకు మరమ్మతులు చేయాలి

యైటింక్లయిన్‌కాలనీ, జూలై 14: కాలనీ, పోతనకాలనీ మధ్య ఉన్న కోల్‌కారిడార్ రోడ్డుకు మరమ్మతులు చేయాలని లేదా కొత్త రోడ్డు వేయాలని ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రెటరీ రాజారత్నం ప్రకటనలో పేర్కొన్నారు. పోతనకాలనీ, ఓసీపీ-3 సీహెచ్‌పీల మధ్య రోడ్డు చాలావరకు ధ్వంసమైందని తెలిపారు. గోదావరిఖని నుంచి ఆర్జీ-2, ఆర్జీ-3 ఏరియాలకు వెళ్లే కార్మికులతో పాటు సాధారణ వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నట్టు రాజారత్నం తెలిపారు. రాత్రి సమయాల్లో రోడ్డు వెంట లైటింగ్ లేకపోవడం, గుంతల కారణంగా వాహనదారులు ప్రమాదాలబారిన పడుతున్నట్టు పేర్కొన్నారు. రోజు చిన్నచిన్న ప్రమాదాల్లో పదుల సంఖ్యలో వాహనదారులు గాయపడుతున్నట్టు తెలిపారు. సింగరేణి యాజమాన్యం వెంటనే రోడ్డును పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయడంతో పాటు లైటింగ్ ఏర్పాటు చేయాలని రాజారత్నం డిమాండ్ చేశారు.

సమ్మెను విజయవంతం చేయాలి

యైటింక్లయిన్‌కాలనీ, జూలై 14: వేతనాల పెంపు, సీఎంపీ ఎఫ్ అమలు కోసం సోమవారం నుంచి జరగనున్న సమ్మెలో కాంట్రాక్టు డ్రైవర్లు పాల్గొని విజయవంతం చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు బుర్ర తిరుపతి ప్రకటనలో పేర్కొన్నారు. ఓసీపీ-1, ఏపీఏ, ఓసీపీ-3 ఓసీపీ-2 ప్రాజెక్టులకు చెందిన డ్రైవర్లు సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

చికిత్స పొందుతూ మృతి

సుల్తానాబాద్, జూలై 14: విద్యుత్ శాఖలో ఉద్యోగిగా పనిచేస్తున్న లింగారావు(56) కరీంనగర్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు. లింగారావు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతో జీవితంపై విరక్తి చెంది గతనెల 26న ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా, ఆదివారం చికిత్స పొందుతూ మృతిచెందాడు.

మృతురాలి గుర్తింపు..

ముత్తారం, జూలై 14: మండలంలోని కాసర్లగడ్డ నుంచి పారపల్లి వెళ్లే దారిలో ఉన్న వ్యవసాయ బావిలో ఇటీవల మహిళ మృతదేహం లభ్యమైంది. వారం రోజులుగా కేసు విచారణ జరిపిన పోలీసులు ఆదివారం కాసర్లగడ్డకు చెందిన మహిళ పెరుక రాజేశ్వరి(60)గా గుర్తించారు.

ఎస్‌సీఈఆర్‌టీ ఎంట్రెన్స్ పరీక్షలో
జగిత్యాల విద్యార్థి ప్రతిభ

జగిత్యాల అర్బన్, జూలై 14: పట్టణంలోని శ్రీరామ్ నగర్‌కు చెందిన బడే మనోజ్ అనే విద్యార్థి నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎ డ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్‌సీఈఆర్‌టీ) వారు ని ర్వహించిన కామన్ ఎంట్రెన్స్ పరీక్షలో ఆర్ఐఈ ఓపెన్ కేట గిరిలో రాష్ట్ర స్థాయి సెకండ్ ర్యాంకు, ఓబీసీ కేటగిరిలో ప్రథ మ ర్యాంకు సాధించాడు. పట్టణంలోని జ్యోతి హై స్కూల్‌లో పదవ తరగతి పూర్తిచేసి, బాసర ఐఐటీలో ఎంపీసీలో ఇంట ర్మీడియేట్ పూర్తి చేసిన మనోజ్ ఎన్‌సీఈఆర్‌టీ పోటీ పరీక్షకు దరఖాస్తు చేసుకున్నాడు. పోటీ పరీక్షకు హాజరై రాష్ట్రంలోని ఏ డు సీట్లలో ఓపెన్ కేటగిరిలో స్టేట్ రెండవ ర్యాంకు, ఓబీసీ కేటగిరిలో మొదటి ర్యాంకు సాధించడం పట్ల పలువురు హ ర్షం వ్యక్తం చేస్తూ, అభినందనలు తెలిపారు.

రామగుండం నగరాభివృద్ధికి సహకరించండి

- సింగరేణేతరులు, పదవీ విరమణ పొందిన కార్మికులు క్వార్టర్లు ఖాళీ చేయాల్సిందే..
- కౌన్సెలింగ్ లేకుండా క్వార్టర్లు కేటాయించండి - గుర్తింపు సంఘం నాయకులు ఎల్లయ్య, కవ్వంపల్లి స్వామి



సమావేశంలో మాట్లాడుతున్న ఏఐటీయూసీ నాయకులు

గోదావరిఖని, జూలై 14: గ్రామ పంచాయతీ స్థాయి నుంచి కార్పొరేషన్ స్థాయికి ఎదిగిన రామగుండం నగర అభివృద్ధికి సింగరేణి కార్మికులు, ప్రజలు సహకరించాలని గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లయ్య, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి విజ్ఞప్తి చేశారు. ఆదివారం స్థానిక భాస్కర్‌రావు భవన్‌లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ రామగుండం కార్పొరేషన్‌లో జనాభా పెరిగిందని, దానికి తగ్గట్టుగా అభివృద్ధి జరుగాలన్నారు. కరీంనగర్ కార్పొరేషన్‌కు దీటుగా రామగుండం నగరంలో రోడ్లు, ఇతర అభివృద్ధి పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు హనుమాన్‌నగర్, శివాజీనగర్, లక్ష్మీనగర్ ఏరియాలో 82క్వార్టర్లను తొలగించాల్సి వస్తుందని, దీనికి కార్మికులు సహకరించాలని కోరారు. కొంతమంది తమ స్వార్థం కోసం క్వార్టర్లలో నివాసముంటున్న కార్మికులను రెచ్చగొడుతున్నారని, కొంత మంది అనధికారికంగా సింగరేణేతరులు, పదవీ విరమణ పొందిన వారు ఉంటున్నారని, వారు ఎప్పటికైనా క్వార్టర్లను ఖాళీ చేయాల్సిందేనన్నారు. కొంత మంది గుర్తింపు సంఘాన్ని బదనాం చేయడానికి అర్థ రహితమైన విమర్శలు చేస్తున్నారని, అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. నగరం జనాభా, అవసరాలకు తగిన విధంగా అభివృద్ధి జరగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందు కోసం కొంత కష్టనష్టాలు ఉంటాయని, కార్మికులు అవి భరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కొంతమంది స్వార్థం కోసం పట్టణాభి వృద్ధిని అడ్డుకోవడానికి కోర్టుకు వెళ్లడం సరైంది కాదని, గతంలోనే క్వార్టర్లు ఖాళీ చేయాలని సింగరేణి యాజమాన్యం నోటీసులు ఇచ్చిందని చెప్పారు. రోడ్డు వెడల్పులో క్వార్టర్లు కోల్పోతున్న కార్మికులకు ఎలాంటి కౌన్సెలింగ్ లేకుండా సెక్టార్-1 ఏరియాలో వారికి క్వార్టర్లను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులు క్వార్టర్లు తీసుకునే వరకు విద్యుత్, నీటి కనెక్షన్లను తొలగించవద్దని విజ్ఞప్తిచేశారు. కొంత మంది క్వార్టర్లతో లబ్ధి పొందుతున్న వారు కార్మికులకు మాయమాటలు చెప్పి మభ్యపెడుతున్నారని, వారి మాటలను నమ్మవద్దని, నగర అభివృద్ధికి సహకరించాలని, ఏఐటీయూసీ కార్మికుల పక్షాన ఉండి వారి సంక్షేమం కోసం పాటుపడుతుందన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఆరెల్లి పోషం, రంగు శ్రీనివాస్, మిట్ట శంకర్, శ్రీనివాష్, భాస్కర్, అనీల్, రమేష్, ప్రకాష్, శ్రీనివాస్, తొడుపునూరి రమేష్, లక్ష్మీనారాయణ, వెంకటేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అవార్డు ప్రదానం



భూపల్లి జ్యోతి

కమాన్‌పూర్, జూలై 14 : కమాన్‌పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని దాసరిపల్లెకు చెందిన భూపల్లి జ్యోతి సామాజిక సేవ రంగంలో, మహిళల స్వయం ఉపాధి రంగంలో చేయూత నందిస్తున్నందుకు భారతీయ నారీశక్తి అవార్డును ఎంపికయ్యారు. ఈ మేరకు శనివారం రాత్రి హైదరాబాద్‌లోని సార స్వత పరిషత్ ఆడిటోరియంలో స్ఫూర్తి ఇంటర్నే షనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్, పీస్ ఆఫ్ ఇండి యా ఎన్జీవో, స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో సంస్థల నిర్వాహకులు డాక్టర్ లయన్ ఆకుల రమేష్, గూడురు చెన్నారెడ్డి, తెలంగాణ ప్రజా సంఘాల అధ్యక్షుడు పెంట భాస్కర్, జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ సునీతల చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.

నూతన బొగ్గు గనుల సాధనకు కృషి

శ్రీరాంపూర్, జూలై 14: సింగరేణిలో నూతన బొగ్గు గనుల సాధనకు కృషి చేస్తామని ఏబీకేఎంఎస్(బీఎంఎస్) ప్రధానకార్యదర్శి సుధీర్ గురుడే అన్నారు. సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్(బీఎంఎస్) 28వ ద్వైవార్షిక సమావేశం సీసీసీలోని ప్రైవేటు గార్డెన్స్‌లో జరిగింది. ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. దేశవ్యాప్తంగా బొగ్గు గనులను కాపాడుతామన్నారు. అందులో పనిచేసే కార్మికుల హక్కుల సాధన, సంక్షేమానికి పాటుపడతామన్నారు. సమావేశంలో బీఎంఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి తూర్పు రాంరెడ్డి, సీఎంపీఎఫ్ సభ్యుడు ఆశీశ్‌మూర్తి, బీఎంఎస్ తెలంగాణ సంఘటన కార్యదర్శి రామ్మోహన్ రావు, ఏబీకేఎంఎస్ కార్యదర్శి మాధవనాయక్, కార్యవర్గ సభ్యుడు మంద రమాకాంత్, శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి కట్ట ఈశ్వరాచారి, సింగరేణిలోని 11ఏరియాలకు చెందిన 1000 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

బొగ్గు బ్లాకును సింగరేణికే ఇవ్వాలి

శ్రీరాంపూర్, జూలై 14: తెలంగాణలోని నాలుగు బొగ్గు బ్లాకులను సింగరేణికే ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి డిమాండ్ చేశారు. శ్రీరాంపూర్‌లోని కార్యాలయంలో ఆదివారం జిల్లాకమిటీ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, సింగరేణి అన్వేషించిన గనులను వేలం ద్వారా ఇతరులకు కేటాయించడం సరికాదన్నారు. దీనివల్ల ప్రైవేటీకరణ పెరుగుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ వేలంను వామపక్ష, సామాజిక సంఘాలు, లౌకికవాదులు, మేధావులు కలిసి కాపాడుకుందామని కోరారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె అశోక్, దాసరి రాజేశ్వర్, జిల్లా కమిటీ సభ్యులు బోడంకి చందు, దుంపల రంజిత్ కుమార్, గోమాస అశోక్, దాగం రాజారాం, తదితరులు పాల్గొన్నారు.

నరసింహుడి సన్నిధిలో ప్రముఖుల పూజలు





ధర్మపురిలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి స్వామి చిత్రపటం ఇస్తున్న ఈవో..కొండగట్టులో దేవాదాయ ధర్మాదాయ శాఖ ట్రిబ్యునల్ జడ్జిని ఆశీర్వదిస్తున్న అర్చకులు

ధర్మపురి, జూలై 14: ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి ఆదివారం సందర్శించారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం మంగళ వాయిద్యాలు వెంట రాగా వేదపండితులు, అర్చకులు, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య ముఖ్య అర్చకులు సీహెచ్ రమణాచారి ఆయనను ఘనంగా ఆశీర్వదించారు. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ ఆయనకు స్వామి శేషవస్త్రం, ప్రసాదాలు, చిత్రపటం బహూకరించి ఘనంగా సత్కరించారు. అలాగే ఆయన అనుబంధ ఆలయాలను, అద్దాల మండపాన్ని కూడ సందర్శించారు. అంతకు ముందు యమ ధర్మరాజు ఆలయం వద్ద గండ దీపంలో నూనె పోసి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. ఆయన వెంట టీపీసీసీ సభ్యులు, ధర్మపురి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సంగనభట్ల దినేష్, వేదపండితులు పాలెపు ప్రవీణ్‌కుమార్‌శర్మ, ఆలయ సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

దేవాదాయ శాఖ ట్రిబ్యునల్ జడ్జి పూజలు

ధర్మపురి: ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని రాష్ట్ర దేవాదాయ శాఖ ట్రిబ్యునల్ జడ్జి వేంకటేశ్వర్‌రావు కుటుంబ సభ్యులు ఆదివారం సందర్శించారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం మంగళ వాయిద్యాలు వెంట రాగా వేద పండితులు, అర్చకులు, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేదపండితుల మంత్రోచ్ఛ రణల మధ్య ముఖ్య అర్చకులు నంబి నరసింహమూర్తి ఆయనను ఘనంగా ఆశీర్వదించారు. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ ఆయనకు స్వామి శేష వస్త్రం, ప్రసాదాలు, చిత్రపటం బహూకరించి ఘనంగా సత్కరించారు. అలాగే ఆయన అనుబంధ ఆలయాలను, అద్దాల మండపాన్ని కూడ సందర్శించారు. ఆయన వెంట వేదపండితులు పాలెపు ప్రవీణ్‌కుమార్‌శర్మ, ఆలయ సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

కొండగట్టులో..

మల్యాల: దేవాదాయ ధర్మాదాయ శాఖ ట్రిబ్యునల్ జడ్జి ఎం.వెంకటేశ్వరరావు ఆదివారం కుటుంబసభ్యులతో కలిసి కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. అధికారులు శాలువతో సత్కరించారు. ఆలయ అధికారులు వారి వెంట ఉన్నారు.

రాజన్నను దర్శించుకున్న
ఎండోమెంట్ ట్రిబ్యునల్ చైర్మన్

వేములవాడ కల్చరల్, జూలై 14: వేములవాడ రాజరాజేశ్వర స్వామివారిని ఎండోమెంట్ ట్రిబ్యునల్ చైర్మన్ వెంకటేశ్వరరావు ఆదివారం దర్శించు కున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజల్లో పాల్గొని కోడెమొక్కు చెల్లించుకున్నారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో చైర్మన్ దంపతులకు ఆలయ ఈవో వినోద్‌రెడ్డి ప్రసాదాన్ని అంద జేశారు. ఏఈవోలు బ్రహ్మనగారి శ్రీనివాస్, ప్రతాప నవీన్, ప్రోటోకాల్ సూపరిటెంటెండెంట్ సిరిగిరి శ్రీరాములు తదితరులు ఉన్నారు.



ప్రసాదం అందజేస్తున్న ఈవో వినోద్‌రెడ్డి

దేశంలో విభజన రాజకీయాలకు తావులేదు

భగత్‌నగర్, జూలై 14: దేశంలో విభజన రాజకీయాలకు తావులేదని లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ యూనియన్ జోనల్ ప్రధాన కార్యదర్శి టీవీఎస్ఎస్ రవీంద్రనాథ్ అన్నారు. ఆదివారం నగరంలోని పద్మనాయక కల్యాణ మండపంలో ఎల్ఐసీలోని అతిపెద్ద యూనియన్ అయిన ఏఐఐఈఏ కరీంనగర్ ఇన్సూరెన్స్ కార్పొ రేషన్ ఎంప్లాయిస్ యూనియన్ 28వ మహాసభల్లో ఆయన మాట్లాడారు. ప్రధానమంత్రి ప్రజలను ఆకర్షించడానికి మతాన్ని అంశంగా ప్రజల్ని అవమాన పరిచేలా వ్యవహరించడం దేశవ్యాప్తంగా వివాదాస్పదమైందన్నారు. ప్రజలు చైతన్యంతో విభజన రాజకీయాలకు తావులేకుండా ఓటు వేశారన్నారు. ప్రజాస్వామ్యంలో ఇది ఒక గొప్పమార్పునకు సంకేతమన్నారు.పరిమితమైన మెజారిటీతో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం వంద రోజుల్లోనే ఇన్సురెన్స్ రెగ్యులేటర్ ద్వారా తీసుకువచ్చే మార్పులన్నీ ఎల్ఐసీని నిర్వీర్యం చేస్తు ప్రైవేట్ ఇన్సురెన్స్ కంపెనీలకు లాభాలు చేకూర్చే విధంగా ఉన్నాయన్నారు. డివిజన్ అధ్యక్షుడు జి రవీంద్రనాథ్, యూనియన్ జోనల్ అధ్యక్షుడు పి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

పడకేసిన పారిశుధ్యం

- రుద్రంగిలో కంపుకొడుతున్న కాలనీలు
- పేరుకుపోయిన చెత్తచెదారం ● దుర్గంధంతో జనం అవస్థలు
- రోడ్లపై పారుతున్న మురికి నీరు
- పట్టించుకోని అధికారులు



రుద్రంగి 7వ వార్డులో పేరుకుపోయిన చెత్తాచెదారం



రుద్రంగిలో బ్యాంక్ పక్కన రోడ్డుపై చేరిన మురుగు నీరు



సాయిబాబా ఆలయం ఎదుట చెత్త, కోళ్ల వ్యర్థాలు

రుద్రంగి, జూలై 14: రుద్రంగి మండల కేంద్రంలో పలు కాలనీలు కంపుకొడుతున్నాయి. పారిశుధ్య నిర్వహణ నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. పరిసరాలు అపరిశుభ్రతతో దుర్గంధం వెదజల్లుతున్నాయి. దోమలు వృద్ధి చెంది జ్వరాలు, వ్యాధులు బారిన పడే అవకాశముందని స్థానికులు ఆందోళన చెందు తున్నారు. ప్రత్యేక అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంతో గ్రామాల్లోని కాలనీల్లో చెత్తచెదారం పేరుకుపోయాయని మండిపడుతున్నారు. పారిశుధ్య నిర్వహ ణపై దృష్టిసారించాలని ప్రత్యేక అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. వాకానాలం ప్రారంభ మైందని, వెంటనే పారిశుధ్య సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

సాయిబాబా ఆలయం ఎదుట దుర్గంధం

రుద్రంగి మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయం ఎదుట చెత్తచెదారంతోపాటు కోళ్ల వ్యర్థాలను భారీగా పడేస్తున్నారు. దీంతో ఆలయ పరిసరాల్లో పందులు స్వైర్య విహారం చేస్తున్నాయని, పరిసరాలు దుర్గంధం వెదజల్లుతున్నాయని ఆలయానికి వచ్చే భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని 7వ వార్డు, 4వ వార్డుతోపాటు పలు కాలనీల్లో జనవాసాల మధ్య భారీగా చెత్తచెదారం పేరుకుపోయాయి. రుద్రంగి యూనియన్ బ్యాంక్ పక్క వీధిలో డ్రెయినేజీ లేకపోవడంలో ఇళ్ల నుంచి వచ్చే మురికి నీరు రోడ్డుపైకి చేరుతోంది. దీంతో పరిసరాల్లో దుర్గంధం వెదజల్లుతోంది. ప్రత్యేక అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని, సాయిబాబా ఆలయ పరిసరాల్లో వ్యర్థాలను తొలగించాలని, చెత్త వేస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఘనంగా మడలేశ్వరస్వామి బోనాలు

కోల్‌సిటీటౌన్, జూలై 14: గోదావరిఖనిలో రజక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మడలేశ్వరస్వామి బోనాల ఉత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీనగర్ రజక సంఘం నాయకుడు నడిగట్టు పోశం నేతృత్వంలో జరిగిన ఈ బోనాల ఉత్సవానికి సంఘం జిల్లా అధ్యక్షుడు పెండ్యాల మహేష్ హాజరై మడలేశ్వరస్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌తో మాట్లాడి ఆలయ నిర్మాణ కోసం కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పైడిపల్లి తిరుపతి, మామిడి సతీష్, వెదిరే కొండయ్య, జనగామ సాయిల్, రాజేశం, ముక్కెర శ్రీనివాస్, ఉప్పు సాయిలు, రాములు, బండి రాములు, సోమయ్య, అశోక్, రవికాంత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

కోల్‌సిటీటౌన్, జూలై 14: గోదావరిఖని రమేష్‌నగర్‌లోని వాసవ్య విద్యాలయంలో ఆదివారం 10వ తరగతి 1997-98 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డైరెక్టర్ విక్రమ్‌వర్మ హాజరై మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు అందరూ ఒక చోటకలిసి ఆనాటి జ్ఞాపకాలు నెమరువేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ సమ్మేళనంలో ఉపాధ్యాయులు నాగలక్ష్మి, సుజాత, రవి, కనకలక్ష్మి, విజయ్ కుమార్‌తో పాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు మంథనిలో మంత్రి శ్రీధర్‌బాబు పర్యటన

మంథని, జూలై 14: రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు మంథని నియోజకవర్గంలో సోమవారం పర్యటించనున్నట్లు పీఏ ఆకుల చంద్రశేఖర్ ఆదివారం తెలిపారు. మంథనిలో ఉదయం 8 గంటలకు రూ.12.10 కోట్లతో పోచమ్మవాడలో నిర్మించే 8 లక్షల లీటర్ల కెపాసిటీ గల వాటర్ ట్యాంక్, 25 కి.మీ. పైప్‌లైన్ నిర్మాణానికి మంత్రి శ్రీధర్‌బాబు శంకుస్థాపన చేస్తారన్నారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించే వన మహోత్సంలో స్థానిక గురుకుల పాఠశాల అవరణలో మొక్కలు నాటుతారన్నారు. అనంతరం రామగిరి, కమాన్‌పూర్ మండలాల్లో జరిగే పలు కార్యక్రమాల్లో మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొంటరన్నారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ పంపిణీ



స్కాలర్‌షిప్స్ పొందిన విద్యార్థులు

మంథని, జూలై 14: విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(వోపా) ఆధ్వర్యంలో ఎస్ఎస్‌సీ, ఇంటర్ విద్యార్థులకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జరిగిన దశాబ్ది ఉత్సవాల్లో ఆదివారం పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమ-సురేష్‌రెడ్డి, వోపా అధ్యక్షుడు తగళ్ళపల్లి మధూకర్, ప్రముఖ గాయినీ వనమామలై అరుణదేవీ, సంఘ నేతలు ద్రోణాచారి, బోనాల రవీందర్, కట్టా విష్ణువర్ధన్ గద్దె సత్యనారాయణ, రాజేంద్రప్రసాద్, కాసర్ల శ్రీనివాస్, ప్రకాష్, నరేష్‌లు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



నిల్వ నీటిని పారబోయిస్తున్న వైద్య సిబ్బంది

కళ్యాణ్‌నగర్, జూలై14: వర్షాకాలం నేపథ్యంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అడ్డగుంటపల్లి ప్రాథమిక ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ మాణికేశ్వర్ అన్నారు. ఆదివారం కళ్యాణ్‌నగర్‌లో కార్పొరేటర్ బాల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటా తిరిగి పరిసర ప్రాంతాల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వర్షాకాలంలో దోమలు వ్యాప్తి చెందడం వల్ల డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి విష జ్వరాలో సోకకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, డివిజన్‌లో పేరుకుపోయిన చెత్తను తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని సూచించారు. ఇంటిలో నిల్వ ఉన్న చెత్తను మున్సిపల్ ట్రాక్టర్లకు గానీ, ఆటోలకు గానీ ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అడప దశరథం, ఏఎన్ఎంలు స్వప్న, పద్మ, అంగన్‌వాడీ టీచర్లు ఉమారాణి, రాజేశ్వరి, రాధ, ఆర్‌పీలు పద్మ, వాసవి, స్రవంతి, డ్రైన్ క్లీనర్ కొమురయ్య, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ

సుల్తానాబాద్, జూలై 14: హైదరాబాద్‌లోని ఉప్పల్‌లో ఆదివారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో పాల్గొన్న సుల్తానాబాద్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు బంగారు పతకాలు సాధించారు. ఉప్పల్‌లోని కేకేఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆల్ ఇండియా కుంగ్‌ఫూ అసోసియేషన్ వారు నిర్వహించిన తెలంగాణ స్టేట్ లేవల్ ఓపెన్ మార్షల్‌ఆర్ట్స్ చాంపియన్‌షిప్-2024 పోటీలలో పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ నుంచి మంకీ ఫిస్ట్ కుంగ్‌ఫూ అకాడమీ తరపున పోటీలో పాల్గొన్నారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభను చాటుకున్న హర్షవర్ధన్ రెండు బంగారు పతకాలు రెండు విభాగాల్లో కటా, స్పారింగ్‌లో పొందారు. అభినయ్ రెండు సిల్వర్ మెడల్స్ పొందారు. రాష్ట్ర స్థాయిలో పతకాలు సాధించిన ఇద్దరిని అకాడమీ మాస్టర్ సతీష్ అభినందించారు.

● మంథని, జూలై 14: కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కరీంనగర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో మంథని విటోరియా విద్యార్థులు ప్రతిభను చాటి జాతీయ పోటీలకు ఎంపికైనట్లు కోచ్ కావేటి సమ్మయ్య ఆదివారం తెలిపారు. వీరిని పలువురు అభినందించారు.

అక్రమంగా తరలిస్తున్న పశువులు పట్టివేత

ముత్తారం, జూలై 14: ముత్తారం మండలం పోతారం గ్రామం నుంచి ట్రాలీలో తరలిస్తున్న ఐదు పశువులను పోలీసులు పట్టుకొని పలువురిని అదుపులోకి తీసుకున్నారు. శనివారం గ్రామంలో నుంచి ఒక ట్రాలీలో పశువులను తరలిస్తున్నారని, సమాచారం రావడంతో పోలీసులు పశువులను తరలిస్తున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి పశువులను గోదావరిఖనిలో ఉన్న గోశాలకు తరలించామని ఎస్ఐ మధుసూదన్‌రావు తెలిపారు.

వికలాంగుల సంక్షేమ సంఘం కార్యవర్గం

ఓదెల, జూలై 14 : మండల కేంద్రంలో ఆదివారం విక లాంగుల సంక్షేమ సంఘం మండల సమావేశాన్ని నిర్వ హించారు. అనంతరం మండల వికలాంగుల సంక్షేమ సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా రెండవసారి బోయినీ సంపత్ ఎన్నిక కాగా, ఉపాధ్యక్షుడిగా తోట ఉమామహేశ్వరి, కార్యదర్శి తాళ్లపల్లి రమేష్, సహాయ కార్యదర్శిగా ఇట్టం రాజమణి, కోశాధికా రిగా దోబీల సదానందం, సభ్యులుగా సయ్యద్ లైలా పాషా, వెంకటరెడ్డి ఎన్నికైనట్లు నిర్వాహకులు తెలిపారు.